వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 19 ఫిబ్రవరి 2024

# ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్‌సీపీ ధ్యేయం

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయ మని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వేముల మండలం పెర్నపాడులో నూతనంగా నిర్మించిన రామాలయం, వాటర్ ప్లాంటు ను ఆదివారం ఆయన ప్రారంభించారు. సింహాద్రిపురం మండలంలోని లోమడలో నూతనంగా నిర్మించిన సీతా రామా లయం, సిద్ధేశ్వర ఆలయాలను ఎంపీ ప్రారంభించారు. గ్రామాలకు వచ్చిన ఎంపీకి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

## రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

**వేంపల్లె, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత సాధ్య మని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. కడప జిల్లాకు చెందిన ఎం.శ్యామలమ్మను మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా, వేముల నాగరత్నను మహిళా కాంగ్రెస్ కడప నగర అధ్యక్షురాలిగా మహిళాకాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు తాంతియాకుమారిని నియమించారు. తులసిరెడ్డి చేతుల మీదుగా ఆదివారం వేంపల్లెలో వీరు నియామకపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాధికారత కోసం కాంగ్రెస్ ఎంతో చేసిందన్నారు. బాలింతలు, గర్భ వతులు, బాలికల్లో పౌష్టికాహార లోప నివారణ కోసం 1975లోనే అంగన్వాడీ వ్యవస్థను స్థాపించిం దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బంగారుతల్లి, అమ్మహస్తం పథకాలు పునరుద్ధరించడమే కాకుండా రూ.500కే వంటగ్యాస్ సిలిండరును సరఫరా చేస్తుందని తులసిరెడ్డి అన్నారు.

# ఎక్కడి సమస్యలు అక్కడే..!

- సుదీర్ఘ కాలంగా అభివృద్ధి లేని అన్నమయ్య జిల్లా
- దశాబ్దాలుగా హామీలకు కొదవలేదు
- ఉన్నత పదవులు దక్కినా అభివృద్ధిపరంగా సాధించింది శూన్యం..

**అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త**

దశాబ్దాలుగా ఎన్నికలొస్తున్నాయి.. పోతున్నాయి. ఎన్నికల సమయం లో ఇక్కడి ప్రజలకు నేతలిచ్చే హామీలకు కొదవుండదు. ఎన్నికల తరువాత యథా పరిస్థితి. ఇది అన్నమయ్య జిల్లాలో పరిస్థితి. తాజాగా సార్వత్రిక ఎన్నిక లొస్తు న్నాయి. నేతలు తిరిగి హామీలు మూటకట్టుకొని మభ్యపెట్టేందుకు ప్రజల ముందు వాలనున్నారు. జిల్లాలో పరిస్థితులు చూస్తే ఎక్కడి సమస్యలు అక్కడే పడి ఉన్నా యి. దశాబ్దాలుగా ఇక్కడి ప్రజాప్రతినిధుల కృషి లోపంగా సమస్యలు పురోగతి లోపించింది. వివిధ వర్గాల ప్రజల నుండి ఎన్నిమార్లు విజ్ఞప్తులు చేసినా సమస్యలు మాత్రం కొలిక్కి వచ్చింది లేదు. ప్రజాప్రతినిధులు ఎన్నికవుతూ వస్తున్నా ఈ జిల్లాలో సమస్యలు పరిష్కరించే నాధుదెవరన్నది ఆ దేవుడికే తెలియాలి. సుదీర్ఘకాలంగా జిల్లా అభి వృదికి నోచుకోని పరిస్థితి. దశాబ్దాలుగా ఇక్కడి నుండి ఎంపికవుతూ వస్తున్న ప్రజాప్రతినిధులు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభివృద్ధిపై ఇచ్చిన హామీలకు కొదవలేదు. ఇక్కడి నుండి ఎన్ని కైన ప్రజాప్రతి నిధులు మంత్రుల మొదలు, కేంద్ర మంత్రులు, ముఖ్యమం త్రులైనా ఫలితం శూన్యం. జిల్లాలో సాగునీటి వనరులు ఆయకట్టు రైతుల దరికి చేర్చే ఎత్తిపోతల పథకాలకు అవకాశమున్నా ఆ దిశగా కృషి జరగని పరిస్థితి. దీంతో వర్షాధారంపైనే ఆయకట్టు రైతులు ఆధారపడక తప్పనిసరి పరిస్థితి. గాల రు- నగరి ప్రాజెక్టు పనులు పూర్తయ్యి ఉంటే ఆయకట్టు రైతులు వర్షాలపై ఆధారపడే పరి స్థితులు తప్పి ఉండేవి. అయితే గాలేరు-నగరి ప్రాజెక్టుపై నేతలు హామీలకే పరిమిత మవుతూ వస్తున్నారు. ఇక్కడి అన్నమయ్య, ఫించా జలాశయాలు వరదల్లో కొట్టుకుపోయాయి. వీటి పునరుద్ధరణ ఎప్పుడన్నది తెలియని పరిస్థితి. దశాబ్దాలుగా జిల్లా రైల్వేపరంగా అభివృద్ధి సాధించింది ఏమీ లేదు. కనీసం స్టాపింగ్ వసతి లేని కొన్ని రైళ్లకు జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు రైల్వేస్టేషన్స్‌లో స్థాపింగ్ వసతిని కల్పించమని ఇక్కడి ప్రజలు కోరుకుంటూ వస్తుంటే స్టాపింగ్ వసతి దేవుడెరుగు ఈ రైల్వేస్టేషన్స్‌లో నిలుస్తూ ఉండిన కొన్ని రైళ్లకు కూడా స్టాపింగ్ వసతిని తొలగించడం చూస్తే ఏమి అర్థం చేసుకోవాలో తెలియదు. ఇటీవలే ఇలా స్టాపింగ్ వసతి కోల్పోయిన జయంతి ఎక్స్‌ప్రెస్ విషయంలో పురోగతి ఉన్నా, మిగిలిన రైళ్ల సంగతి ఏమిటన్నది ప్రశ్న. పారిశ్రామిక ప్రగతి లేక, ఉపాధి స్థానికంగా కరవై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 30వేల పైచిలుకు గల్ఫ్ దేశాలైన కువైట్, కత్తర్ తదితర దేశాల్లో ఉపాధి కోసం వెళ్ళి ఉన్నారు. వీరి కష్టాల పరిష్కారంలో కూడా ఏ మాత్రం ఇక్కడి ప్రజాప్రతి నిధులు సరైన దిశలో కృషి చేయని కారణంగా దశాబ్దాలుగా గల్ఫ్ దేశాల్లో ఇబ్బం దులు పడుతున్న ఇక్కడివారు వేలల్లో ఉంటారని అంచనా. జిల్లాలోని రాజంపేట డివిజన్ మామిడి, నిమ్మ, అరటి, బొప్పాయి తదితర పండ్ల తోటలకు ప్రసిద్ధి. వీటిని ముంబాయి, చెన్నై, కల కత్తా, కొచ్చిన్, అహ మ్మదాబాద్, బెంగుళూరులోని వివిధ నగరాలకు నిత్యం రవాణా జరుగుతూ ఉంటుంది. వీరికి సరైన రవాణా సదుపాయాలు పండ్లను ఎగుమతి చేసుకునేం దుకు లేవు. గిట్టు బాటు ధరలు వచ్చే వరకు నిల్వ ఉంచు కునేందుకు అవసర మైన శీతల గిడ్డంగులు లేవు. మార్కెట్ సదుపాయాలు కల్పించడంలో దశాబ్దాలుగా సరైన దిశలో కృషి లేదు. దీంతో రైతులు తరచూ నష్టపోతున్నారు. పెనుగాలులు వీచి నప్పుడు పండ్ల తోటల రైతాంగం కష్టాలు వర్ణించేందుకు వీలుకాదు. నష్టపరిహారం కూడా అందని పరిస్థితి. ఇక ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బరైటీస్ ఖనిజంతో పాటు ఎర్రచందనం వృక్ష సంపదకు నిలయంగా ఉన్నా వీటి ఆధారంగా పరిశ్రమల స్థాపనకు నోచుకోని పరిస్థితి. పారిశ్రామికంగా పూర్తిగా వెనుకబడిన జిల్లాగా అన్న మయ్య జిల్లా ఉంది. కడప -రేణిగుంట హైవే నాలుగురోడ్ల పెంపుకు నిర్ణయిం చినా పనులు పురోగతి లోపించింది. విద్య, వైద్యపరంగా పురోగతి లోపించి అత్య వసర పరిస్థితుల్లో ఇక్కడి ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. అన్ని రకాలు గా వెనకబడిన అన్నమయ్య జిల్లా పురోగతి ఎప్పటికి సాధ్యమో వేచి చూడాలి.




# అభ్యర్థుల ఎంపికలో వైకాపా దూకుడు

## భారీ సభలతో తెలుగుదేశం స్పీడు

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార వైసిపి, ప్రతిపక్ష పార్టీలు దూకుడు పెంచాయి. అభ్యర్థుల ఎంపికలో వైకాపా పార్టీ దూకుడుగా వ్యవహ రిస్తుంది. పార్టీ జవసత్వాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ భారీ సభలతో స్పీడు పెంచింది. అయితే ఎన్నికల్లో కీలక పాత్ర పోషించే అభ్యర్థుల విషయంలో అధికార పార్టీ ముందంలో ఉంది. పొత్తులతో వ్యూహం చిత్తయి తెలుగుదేశం గందరగోళ పరిస్థితులను చవిచూస్తోంది. రాజంపేట ముఖచిత్రాన్ని పరిశీలిస్తే ఆనాదిగా పార్లమెంట్ నియోజక పరిధిలో అభ్యర్థుల ఎంపిక క్రియాశీలకంగా కనిపిస్తుంది. ఎందుకంటే వర్గ రాజకీయాలు నియోజకవర్గంలో స్థానిక అభ్యర్థులను బట్టి విజయావకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థుల విషయంలో అన్ని పార్టీలు ఆచీ తూచీ అడుగు వేస్తున్నాయి. అధికార పక్షంలో రైల్వేకోడూరు, రాయచోటి మినహా అన్ని నియోజకవర్గాల్లో దాదాపు అభ్యర్థుల ఎంపిక పూర్తి అయినట్లే. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లెలో ఆయన సోదరుడు ద్వారకనాథరెడ్డి, పీలేరులో చింతలరామచంద్రారెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. కొత్తగా మదనపల్లెలో సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని నిస్సార్‌హుసేన్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో ఆయన ప్రచారంలో నిమగ్నమయ్యారు. రాయ చోటిలో శ్రీకాంత్‌రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు అనుకున్న నేపథ్యంలో సాంక్రాంతి పండుగ సమయంలో ఊహించని విధంగా రాయచోటిలో అభ్యర్థిని మారుస్తారనే రాయచోటి నుంచి సిఎంఓ కార్యదర్శి ధనుంజయరెడ్డి లేదా ఆయన సతీమణి అపర్ణను బరిలోకి దించాలనే అధిష్టానం యోచిసో ందని ప్రచారం జరిగింది. తర్వాత కొన్ని పరిణామాలను బట్టి శ్రీకాంత్ స్తబ్ధుగా ఉండిపోయారు. అనంతరం కొన్ని సంఘటన తర్వాత ఈ ప్రచారం సద్దుమణిగింది. అయితే ఏడు విడతల అబ్యుర్థుల ప్రకటన జరిగినా మార్పు కనిపించలేదు. రైల్వేకోడూరులోకొరముట్ల శ్రీనివాసులుఅభ్యర్థిత్వం ఖరారు కాలేదు. మొదటి రెండు విడతల అభ్యర్థుల ఎంపిక సమయంలో ఆయన అభ్యరి త్వాన్ని వ్యతిరేకిస్తున్నారని ప్రచారం జరిగింది. అధిష్టానం నిర్వహించిన వేర్వేరు సర్వేల్లో కొరముట్లకు సానుకూల వాతావరణం ఉందని సమాచారం. అయితే ఈ విషయమై పార్టీ వర్గాల్లో భిన్నాభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు కొరముట్ల అభ్యర్థిత్వం ఖాయమని తెలుస్తోంది. టిడిపి విజయానికి వస్తే రాజంపేట పార్లమెంట్ పరిధిలో పీలేరులో మాత్రమే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పేరు ఖరారైంది. పుంగనూరులో చల్లా బాబు అభ్యర్థిత్వానికి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తాజా పరిణామాల దృష్ట్యా ఆయన అభ్య ర్థిత్వం పైనా పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి పెద్దిరెడ్డిని ఢీకొనా లంటే అభ్యర్థిని మార్చక తప్పదని పార్టీ వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. నూతనంగా పార్టీ పెట్టిన రామచంద్రయాదవ్ కూడా పుంగనూరుపై కన్నేసినట్లు తెలిసింది. మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి అభ్యర్త్వం పరిశీలనలో ఉన్నట్లు తెలిసిం ది. అధిష్టానం ఏ మేరకు అభ్యర్థులను మార్చనుందో స్పష్టత లేదు. తంబళ్లపల్లెలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్, ప్రవీన్‌కుమార్‌రెడ్డి మధ్య హోరీహోరీగా ప్రచారం నడుతోంది. కొత్తగా పార్టీలో చేరిన జయచంద్రా ఒడ్డి, ఎన్‌ఆర్‌ఐ నరేంద్ర కూడా టికెట్ ఆశస్తున్నారు. ఆర్థికంగా బలమైన నేపథ్యంతో పాటు పార్టీలో చేరిన తర్వాత టికెట్‌పై ఆశలు పెంచుకుంటున్నారు. వివిధ సర్వేల తారత్వ శంకరయాదవ్, ప్రవీణ్ కుమార్ మధ్యే పోటీ ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆయన ఇంకా పార్టీలో చేరలేదు. మదనపల్లె నియోజకవర్గంలో తీవ్ర పోటీ నెలకింది. మాజీ ఎమ్మెల్యే దమ్మలపాటి రమేష్, మైనార్టీ నేత షాజహాన్ బాష, మాజీ ఎమ్మెల్యే సాగర్‌రెడ్డి కూడా టికెట్ కోసం ప్రయత్నిన్నారు. రాష్ట్రంలోని జనసేనకు అధిక ఓట్లు లభించిన ఆపార్టీ కేటాయింపు ఉంటుందని పలువురు భావిస్తున్నారు. నియోజకవర్గంలో సామాజిక వర్గంలో మూడు గ్రూపులు ఉన్నాయి. రాందాస్ పార్టీ, టిడిపి నేతల మధ్య సంబంధాలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయా లేదా అనే విషయంపై అధిష్టానం పరిశీలిస్తుంది. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గత ఎన్నికలు పరిశీలిస్తే మనదపల్లితో పాటు రైల్వేకోడూరులో జనసేనకు ఓటు బ్యాంకు ఉంది. దీంతో ఈ రెండు సీట్లపై అధిష్టానం దృష్టి సారిస్తోంది. రాజంపేట నుంచి శ్రీనివాసరాజు ముమ్మరంగా టికెట్ కోసం ప్రయత్నిస్తునానరు. విశ్వసనీయ సమాచారం మేరకు మదనపల్లి టికెట్ జనసేకు ఇచ్చేందుకు అవకాశాలు మెండుగా ఉన్నట్లు కనిపిస్తోంది. రాజంపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో టికెట్ కోసం హోరాహోరీ పోరు జరుగుతోంది. ఐవిఆర్ఎస్ సర్వే, పార్టీ నిర్వహించే సర్వేను అధిష్టానం నిశితంగా పరిశీలించి నిర్ణయం తీసుకోనుంది. పీలేరులో భారీ బహిరంగ సభతో టిడిపితో నూతన ఉత్సాహం నెలకొంది. వైకాపా నుంచి చరిన మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలిసుబ్బారెడ్డి కూడా టికెట్‌కు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

# వంటశాలలకు వసతులు కరువు

## వర్షం వస్తే తప్పని తిప్పలు ...మరమ్మతులపై స్పందించని అధికారులు





**చిట్వేలి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాలోనే సుమారు 1500 మంది విద్యార్థినీ విద్యార్థులతో 44 మంది బోధనా సిబ్బందితో 2వ స్థానంలో నిలిచిన చిట్వేలి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో పిల్లల ఆకలి తీర్చే వంట గదికి కనీస వసతులు కరవయ్యాయి. నెర్రలు చీలి కూలడానికి సిద్ధంగా ఉన్న గోడలు, పైకప్పు సరిగా లేకపోవడం మండలంలో పలు విమర్శలకు దారి తీసింది. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బిక్కు బిక్కుమంటూ వంట ఏజెన్సీ వారు పిల్లలకు వంటలు తయారు చేస్తున్నారు. అయితే ఆహార తయారీ, పంపిణీ చేసేటప్పుడు అత్యంత భద్రతా ప్రమాణాలను పాటించాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది. ఆవిరి యంత్రాలతో వంటలు తయారు చేసి పిల్లలకు అందించడం ఇక్కడ ప్రత్యేకత ఈ వంట గది నిర్మాణం, ఆవిరి యంత్రాల ఏర్పాటు 2012 సంవత్సరంలో అప్పటి ప్రధానోపాధ్యాయురాలు ఉషాదేవి చొరవతో దాతల సహకారంతో సాధ్యమైందని బోధనా సిబ్బంది తెలుపు తున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వేలాది మంది విద్యార్థులు సజావుగా ప్రయోజనం పొందారు. కాగా కొంత కాలం నుంచి లోపల గోడలు చీలి పోవడం, పైకప్పు రేకులు తుప్పు పట్టడంతో వంటను సమకూర్చే సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో సుమారు రూ.3.50లక్షల నిధులు కేటా యింపునకు పరిశీలన జరిగిందని ఇప్పటి వరకు ఎలాంటి కేటాయింపు లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టరు వెంటనే స్పందించి ఈ వంట గదికి నిధులను మంజూరు చేసి పిల్లలందరికీ భద్రతా ప్రమాణాలతో కూడిన బోజనాన్ని అందించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సిద్ధం సభకు భారీగా తరలిన మండల వైసీపీ శ్రేణులు

**గాలివీడు, ఫిబ్రవరి 18(ప్రభాతవార్త):**

అనంతపురం జిల్లా రాప్తాడులో తలపెట్టిన సిద్ధం సమావేశానికి ఆదివారం గాలివీడు మండలం నుంచి భారీ ఎత్తున వైకాపా నేతలు అభిమానులు తరలివెళ్లారు. అటు రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి నుండి వచ్చిన వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ఉదయం మండలంలోని వెలిగల్లు జలాశయం దగ్గర ఇందుకూరువాండ్లపల్లె వద్ద అల్పాహారం కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదివారం ఉదయం 6 గంటలకేచేరుకొని మండల వైకాపా కన్వీనర్ యదు భూషణ్‌రెడ్డి, మండల స్థానిక వైసీపీ నాయకులతో కలిసి సమీక్షించారు. సంక్షే మానికి అర్థం వైసీపీ ప్రభుత్వం అని, ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో భారీ మెజార్టీ ని తిరిగి వైసీపీకి అందిస్తారని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ఎంత మంది కలిసి కుయుక్తులు పన్నినా ప్రజల్లో సీఎం జగన్ పట్ల ఉన్న విశ్వాసాన్ని దూరం చేయలేరని ఎంఎల్ఏ అన్నారు. రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని గతం కన్నా ఎక్కువ ఓట్ల మెజార్టీతో గెలుపును సాదిస్తామన్నారు. అత్యధిక మెజార్టీతో రా ష్ట్రంలో తిరిగి వైసీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నియో జక వర్గ వైకాపా నాయకులు, ప్రజాప్రతినిదులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గాలివీడులో అల్పాహార ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి




# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - డిఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య

**రాయచోటి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త**



పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య పిలుపు నిచ్చారు. మార్చి నెల 3వ తేదీ ఆది వారం రోజు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి అయిదేళ్ల లోపు పిల్లలందరికీ ఆదివారం 3.3.2024వ తేదీన నిర్ధేశం చిన ఏర్పాటు చేసిన పోలియో చుక్కల బూత్ లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుం దన్నారు. ఇప్పటికే సిబ్బంది 4961 మందికి శిక్షణ ఇవ్వ డం జరిగిందని తెలిపారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా మొత్తం వారందరికీ పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1602 పోలి యో చుక్కల కేంద్రాలు, 207 రూట్‌లను ఏర్పాటు చేశామని, బస్టాం డు, రైల్వే స్టేషన్‌లలో 45 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలు ఇటుక బట్టీల వద్ద భవన నిర్మాణం జరిగే చోట, మురికివాడల్లో నివ సించే చోట రహదారి పనులు జరిగే చోట సంచార జాతుల వారు, చేపలు పట్టు వారు, సంతలలో వ్యవ సాయ పొలాల్లో పనులు చేసుకునే చోట, రాళ్లు, బండలు కొట్టే చోట నివాసం ఉండే ప్రాంతాలను 181 గుర్తిం చామని, ఇక్కడ నివాసం ఉండే వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక బృందాలను గుర్తించామని తెలిపారు. 3.3.24వ తేదీ చుక్కలు వేయించుకోని పిల్లలకు 4,5వ తేదీల్లో వారి పోలియో బూత్ పరిధి లోని నలుగురు సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి విచారించి పోలియో చుక్కలు వేసుకొని వారి ఇంటిపై మార్కింగ్ చేస్తారని తెలిపారు. అన్ని అనుబంధ శాఖలైన విద్యాశాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖ, పంచా యతీరాజ్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఈ జాతీయ సామూ హిక పోలియో చుక్కల కార్య క్రమంలో పాల్గొని పోలియో రహిత సమాజ స్థాపన లక్ష్య సాధనలో భాగస్వామ్యమవుదామని పిలుపు నిచ్చారు.

# తెలుగుదేశం పార్టీ బిసిలకు పుట్టినిల్లు

## జయహో బిసి సభలో రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బత్యాల చంగల్‌రాయుడు





**వీరబల్లి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త**

తెలుగుదేశం పార్టీ బిసిలకు పుట్టినిల్లు అని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బత్యాల చంగల్ రాయుడు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆదివారం మండలంలోని బిసి నాయకులతో వీరబల్లి టౌన్‌లోని శ్రీధర్‌రెడ్డి ఇంటి వెనుకవైపు గడికోట రోడ్డులో ఉన్న శ్రీవివేకానంద స్కూల్ నందు జయహో బిసి కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా బత్యాల చెంగల్‌రాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా టిడిపి బిసి నాయులను, ప్రజలను శాలులవలతో ఘనంగా సన్మానించి అభినం దనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బత్యాల మాట్లాడు తూ బిసి ప్రజల శ్రమజీవులని, చారిత్రకంగా గాని, వారసత్వపరంగా గాని, ఆర్థిక వనరులు లేక కుల వ్యవస్థ వల్ల వారు అణిచివేయబడ్డారని అన్నారు. ప్రజల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో తమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బిసిల ఎదుగుదలే పార్టీ భావజాలంగా నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బిసిలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని నిశ్చయించుకుందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బిసిలను అన్ని విధాలుగా అణచివేతకు గురి చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నిలలో 25 ఏళ్లుగా 34 శాతంగా ఉన్న బిసి రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగ బద్ధ పదవులు, బిసిలకు రద్దు చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో 75 మందికి పైగా బిసి నాయకులు హత్య చేయబడ్డారని, 2540 మంది దాడులకు గురైయ్యారని, 26,000 మంది బిసిలపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బిసి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ కుల వృత్తులు వారికి 90 శాతం సబ్సిడీలో పనిముట్ల పంపిణీ, బిసి కార్పొరేషన్ల ద్వారా రుణాలు చంద్రన్న పెళ్లి, కానుక, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, చం ద్రన్న భీమా, వంటి పథకాలను అందజేసి బిసిలకు వెన్నుదన్నుగా నిలిచిందని తెలిపారు. జగన్ మోహన్‌రెడ్డి బిసిలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలు చేయ కుండా వారిపై దాడులకు పాల్పడి ఆర్థికంగా, సామాజికంగా అణచివేతకు పాల్పడ్డా రని, రానున్న ఎన్నికల్లో బిసిల ఐక్యమై వైసిపిని బంగాళాఖాతంలో కలిపి బిసిల ప్రగతికి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి టౌన్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద నుండి వివేకా నంద స్కూల్ వరకు పెద్ద సంఖ్యలో పాల్గొన్న బిసి కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీగా సమా వేశానికి విచ్చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, మండల క్లస్టర్ ఇన్‌చార్జి కొల్లి వెంకటరమణ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఎం. భానుగోపాల్‌రాజు, ప్రధాన వెంకటే శ్వర్లు, పాలేకిలి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్టబాబు) బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు పిలింగారి సురేంద్ర యాదవ్ సాధికార కమిటి పార్లమెంట్ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, మండలంలోని బిసి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కవిశిఖామని బిరుదు అందుకున్న వెంకటరమణ



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

రాజంపేటకు చెందిన ఉపాధ్యాయుడు, కవి గంగనపల్లి వెంకటరమణ హైదరాబాదు రవీంద్రభారతిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కవి శిఖామణి బిరుదును అందుకున్నారు. ఆదివా రం జరిగిన కార్యక్రమంలో కరీం నగర్‌కు చెందిన మహతి, సాహితీ కవిసంగమం ఆధ్వర్యంలో మూడు రోజులుగా ఎంపిక చేసిన కవులతో కవిసమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో సాహితీ దిగ్గజులు వెంకటరమణకు కవి శిశామణి బిరుదుతో పాటు ప్రశంసాపత్రం, మెమెంటో అందజేశారు. తెలంగాణా రాష్ట్ర సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందినీ సిద్దారెడ్డి, కార్యదర్శి ఏరువ నరసింహారెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ సంచాలక సలహాదారుడు నాగేశ్వరం శంకర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్వర్ణ నంది అవార్డు గ్రహీత సాధనాల నావెంకటస్వామి నాయుడు, కవి సంగమం ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు పాల్గొన్నారు.

## జయహో బిసి సమావేశం



రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బిసిలకు రక్షణ గా ప్రత్యేక చట్టం తీసుకు వస్తామని ఇప్పటికే ఈ విషయమై మేనిఫెస్టో లో ఉన్నత స్థాయిలో చర్చ జరిగిం దని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కళ్యాణమండపంలో జరిగిన జయహో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బిసిలకు సముచిత స్థానం కల్పించిందని చెప్పారు. టిడిపి హయాంలోనే బిసిలకు ఎక్కువ ప్రయోజనం చేకూరిందన్నారు. జగన్ హయాంలో బిసిల కోసం ఉద్దేశించిన కార్పొరేషన్లు ఎక్కువ చేశారే తప్ప నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. ముఖ్యమైన పద´వులు అగ్రవర్ణాలకు కేటాయించి బీసీలకు మొండి చూపారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిసిలు ఆత్మగౌరవం నినాదంలో జగన్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జగన్ మాయలో పడి బిసిలు మోసపోవద్దని అన్నారు. అధికారంలో ఉన్నపుడు ఏమీ చేయలేక సాధికారత పేరుతో మరోసారి మోసం చేసేందుకు వైసిపి నాయకులు ముందుకు వచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వం ఈ అయిదేళ్ల కాలంలో బిసిలకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. వీరబల్లి మండలంలోనూ జయహో కార్యక్రమంలో నిర్వహించారు. సమావేశంలో టిడిపి సీనియర్ నేత డాక్టర్ సుధాకర్, బిసి సెల్ రాష్ట్ర పార్లమెంట్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, అసెంబ్లీ అధ్యక్షులు వెంకటరమణ, బిసి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ శివప్రసాద్ నాయుడు, టిడిపి బిసి నేతలు సుబ్బరాయుడు, కమతం నాగరాజు, ముమ్మడి చిన్నయ్య, ప్రతాప్‌రాజు, దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, లక్ష్మినారాయణ, అనసూయ, బోగా సుజాత, కళాధర్, రామనాయుడు నరసింహ, రేవూరి వేణు గోపాల్, హుమయూన్ పాల్గొన్నారు.

## ఖాదర్‌పల్లెలో బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ



చాపాడు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఖాదర్ పల్లె గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటి భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ మైదుకూరు నియోజిక వర్గ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఇంటింటి ప్రచారం చేపట్టా రు. ఈ సంధర్భంగా సూపర్ సిక్స్ పథకాల గురించి మాట్లాడుతూ మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద 3గ్యాస్ సిలిండర్లు ఉచితంతో పాటు ఆడబిడ్డ నిధి కింద 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500చొప్పున, అన్నదాత పథకం కింద రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు రైతుల అకౌంట్‌కు జమచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఖాదర్‌పల్లె గ్రామానికి చెందిన పి.మాబు, చింపర్తి మాబు, ఫక్రుద్దీన్, ఫక్రువల్లి, లాల్‌బాషతో పాటు పలువురిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ పందిటి మల్హోత్ర, మండల టిడిపి అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, నాయబ్‌రసూల్, హర్షవర్ధన్ రెడ్డితో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధం కార్యాక్రమానికి తరలి వెళ్లిన వైసిపి కార్యకర్తలు



రైల్వేకోడూరు రూరల్ ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అనంతపురంలోని రాప్తాడులో నిర్వహించిన సిద్ధం కార్య క్రమానికి రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర ంలో వందలాది మంది వైసిపి కార్యకర్తలు, ఆదివారం తెల్లవారు జాము తలి వెళ్లారు. మండలంలోని కె. బుడిగుంట పల్లి గ్రామంలో సర్పంచ్ దార్ల చంద్ర శేఖర్, ఉపసర్పంచ్ యజ్ఞ్నం చంద్రశేఖర్, అనంతరాజుపేల పంచా యతీలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకు మార్‌రెడ్డి ఆదేశాల మేరకు జడ్‌పిటిపి రత్నమ్మ, చంద్ర భారీ జన సంఖ్యతో రాప్తాడుకు తరలి వెళ్లారు. కొరముట్ల, ధ్వజారెడ్డి, శివసాయి రాప్తాదుకు వెళ్తున్న వారికి సకల ఏర్పాట్లు చేశారు.

## జిసిపి కమిటీ అడ్వయిజర్లుగా నరసారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్ ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఎన్ఆర్ఐ మేరకు జిసిసి (గల్ఫ్ కౌన్సిల్ ఆఫ్ కంట్రీస్) కమిటీ వైఎస్ ఆర్ సిపి అడ్వయిజర్లుగా కోడూరు నగరిపాడుకు చెందిన మోరి వెంకట నరసారెడ్డి, వెంకటరెడ్డిపల్లెకు చెందిన నాయిని మహేశ్వర్‌రెడ్డిని నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో బాగా పని చేసిన వారికి వైఎస్ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి సరైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కువైట్‌లో మృతి చెందిన కోడూరు ప్రాంత పేద కుటుంబాలకు గతంలో ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశంలో వైసిపి వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని విధాలా తోడ్పాటునందిస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో గల్ఫ్‌లో పని చేస్తున్న వారందరూ ఏకతాటిపైకి వచ్చి వైసిపిని గెలిపించుకుని జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. జగన్ ప్రజలకు చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇలియాస్, బాలిరెడ్డి పాల్గొన్నారు.

## సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

సుబ్బిరెడ్డి కొట్టాల చౌడమ్మ దేవాలయం గుడి, శ్రీరాముల పేట వీధి మీదుగా కాన్పుల ఆసుపత్రి గాంధీ రోడ్డులో బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమంలో టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ఖలీల్‌బాష టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ఉద్యోగుల సమస్యల పరి ష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయ నీ ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆరోపించారు. ఆది వారం స్థానిక ఎఐటియుసి కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. వారిని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారే తప్ప ఉపాధి కల్పించడంలో చర్యలు చేపట్టడం లేదన్నారు. రెగ్యులర్ నియామ కాలు తగ్గించా రనీ, తాత్కాలిక ప్రాతిపదికన పని చేసే వారిని రెగ్యులర్ చేస్తే నష్టమే మిటని ప్రశ్నించారు. పనికి తగ్గ వేతనం చెల్లించడం లేదన్నారు. విశాఖ ఉక్కును ప్రయి వేటు పరం చేసే ఆలోచన దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఎఐ టియుసి పట్టణ కార్యదర్శి సికిందర్, జిల్లా ఉపాధ్యక్షులు నాయుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యాక్షులు చంద్ర, అంగన్‌వాడీ హెల్పలర్స్, వర్కర్స్ జిల్లా కోనస్వీనర్ సరోజమ్మ, ఎఎన్ఎంల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎల్ల మ్మ, ఆశావర్కర్ల సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బమ్మ, అరుణకుమారి పాల్గొన్నారు.

## అన్నార్తుల ఆకలి తీర్చడం పుణ్యకార్యం



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అన్నార్తుల ఆకలి తీర్చడం పుణ్యకార్యమని సమాజ సేవకుడు ఉక్కాయపల్లె రాజా పేర్కొన్నారు. దేవుని కడప శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆయన అన్నదానం చేశారు. ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు స్వామి వారిని దర్శించుకునే భక్తులకు, పేదలకు అన్నదానం చేశారు. స్వామి వారి సేవలో తరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు రాజా పేర్కొన్నారు.

## 23న ముస్లిం సంక్షేమ సంఘం బహిరంగ సభ



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ముస్లిం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకు కడప నగరంలోని యూఎస్ మహల్ నందు ఈనెల 23వ తేదీన చేపట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సౌత్ ఇండియన్ ముసాయిద్ యాక్షన్ బోర్డు కన్వీనర్ ఎస్.జహీరుద్దీన్ హుసేన్, వైస్ కన్వీనర్ సలావుద్దీన్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం ఈ సందర్భంగా కడప ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ ముస్లిం సంక్షేమ సంఘం, దక్షిణ భారత మశాయుద్దీన్ సంయుక్తంగా జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ముస్లిం హక్కులు సాధించడానికి పోరాటాలు చేస్తున్నామన్నారు. రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని కోరుతూ ఈనెల 23న సాయంత్రం 6.30 గంటలకు కడప రవీంద్రనగర్‌లో యూఎస్ మహల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా కడప ప్రజలు ఈ బహిరంగ సభలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జహీరుల్లా హుసేన్, తాహీరుల్లా, ఖాదర్, సిరాజ్, బుకారి, జమీత్ బుకారి తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ నిరోధించే క్రమంలో ముమ్మర తనిఖీలు




చిట్వేలి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బర్డ్ ఫ్లూ నిరోధించే క్రమంలో చిట్వేలి మండల పరిధిలోని అనుంపల్లి చెక్‌పోస్టు వద్ద రాకపోకల వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నామని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు కేడీ వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ వ్యాధి నెల్లూరు జిల్లాలో విస్తరిస్తున్న క్రమంలో భాగంగా ఈ మేరకు ఆదివారం స్థానిక పశువైద్య అధికారిని భువనేశ్వరి, గోపాల మిత్ర శివ ఆధ్వర్యంలో అన్ని వాహనాలను తనిఖీ చేశామని తెలిపారు. ఇక నుంచి ప్రతి రోజూ 24 గంటల పాటు తనిఖీలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని డా.భువనేశ్వరి తెలిపారు. స్థానిక ప్రజలు కూడా నెల్లూరు నుంచి కోళ్లను అనుమతించవద్దని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

## ప్రభుత్వం వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

### - రాష్ట్ర అధ్యక్షులు కొనతల చంద్రశేఖర్



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

స్వతంత్ర భారతదేశంలో ఏపీలో ఎన్ని ప్రభుత్వాలు మారినా వికలాంగుల సమస్యలను విస్మరించారని పలువురు వికలాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కడప ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 60 లక్షల మంది దివ్యాంగులు ఉన్న మన రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్రంలోని ప్రభుత్వాలు విస్మరించాయని మండిపడ్డారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దివ్యాంగులు సంయుక్తంగా ఏర్పడి భారత దివ్యాంగ్ పార్టీ అనే నూతన పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలకు ధీటుగా భారత దివ్యాంగ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. రాజ్యాంగం వికలాంగులకు కల్పించిన హక్కులను సైతం కాలరాస్తున్నాయని మండిపడ్డారు. వికలాంగులకు సైతం సమాన ఓటు హక్కు ఉందనేది రాజకీయ పార్టీ నాయకులు గుర్తించాలని హితవు పలికారు. అనంతరం జిల్లా కార్యవర్గం జిల్లా అధ్యక్షులు సుబ్బ రామయ్య, ఉపాధ్యక్షులు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శులు షాకీర్, జాషువా, ట్రెజరర్ నరాల శివశంకర్‌రెడ్డి, కార్య వర్గ సభ్యులు ఖాదర్‌బాషా, రాజన్న, మారుతీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి పలు కుటుంబాలు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

కడప నగర శివార్లలోని బాకరాపేట వద్ద ఉన్న విశ్వనాథపురంలో వైసీపీ నుంచి తెదేపాలోకి ఊటుకూరు మాజీ సర్పంచ్ పొన్నోలు సుబ్బిరెడ్డి అతని అనుచరులు రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు కమలా పురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసీపీ ప్రభు త్వం చేస్తున్న అరాచకాలను చూసి తట్టుకోలేక తెదేపాలో చేరుతున్నా మన్నారు. కార్యక్రమంలో సుబ్బిరెడ్డి అనుచరులు కమలాపురం యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, డా.కృష్ణ కిశోర్‌రెడ్డి, కంకర మిషన్ సుబ్బా రెడ్డి, సూర్య స్కూల్ సుబ్బారెడ్డి, పొన్నోలు శివరామిరెడ్డి, పొన్నోలు సుమిత్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల స్వామి వారి మూడవ వార్షికోత్సవం



ఖాజీపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

ఖాజీపేట మండలం రావుల పల్లె పంచాయతీలోని పాటిమీదపల్లె గ్రామంలో సీతారాముల స్వామి దేవాలయం మూడో వార్శికోత్సవం ఆదివారం నాడు ఘనంగా జరిగిం ది. గ్రామంలో వెలసిన సీతారామ లక్ష్మణ విగ్రహాలకు అభిషేకం చేశా రు. ఉదయం నుండి గ్రామస్థులు పెద్ద ఎత్తున దేవాలయం వద్ద జరుగుతున్న పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి కళ్యాణం జరిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వాములవారిని ప్రత్యే కంగా అలంకరించి ఊరేగింపు జరిపారు. సాయంత్రం చెక్క భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమానికి సహకరించిన గ్రామస్థులకు, భక్తులకు రావుపల్లె పంచాయతీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి, లక్ష్మిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 25వ డివిజన్‌లో టీడీపీలో 200 మంది చేరికలు



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

కడప నగరంలోని 25వ డివిజన్‌లో లాయం గిరీష్‌కుమార్ ఆధ్వర్యంలో తెదేపాలో పెద్ద ఎత్తున 200 మంది చేరికలు కొనసాగాయి. ఆదివారం చేరికల కార్యక్రమానికి టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును సీఎం చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేసే బాధ్యత నాద న్నారు. నన్ను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు. గిరీష్ కుమార్, నవీన్ శైలజ పార్టీలో చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తుల కల్పవల్లి...అనంతపురం గంగమ్మ తల్లీ...

అమ్మలగన్న అమ్మ ఇంటి ఇలవేల్పు మమ్మేలు మా తల్లి కరుణించుమ్మా..పిల్లా బిడ్డల కరుణించు కాపాడమ్మా.... వర బడిన వారికి వడి నింపమ్మా తల్లీ.. కొంగు బ ంగారమై నిల వాలమ్మా. కరుణించి కాపాడమ్మా శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లీ అంటూ వేనోళ్ల కొనియాడుతూ గంగమ్మ తల్లికి భక్తులు అమ్మవారికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ప్రతి ఏడాది లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామంలో కొలువై వున్న గంగమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించే గంగమ్మ జాతర రాయలసీమకే తలమానికంగా పేర్కొనవచ్చు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గంగమ్మ జాతర రాయలసీమ జిల్లాలలోనే ప్రత్యేకతను సంతరించుకోవడాన్ని ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. బ్రిటిష్ హయంలోనే జాతరకు వేల సంఖ్యలో ప్రజలు వచ్చేవారు దీనిని దృష్టిలో ఉంచుకోని అప్పట్లోనే బారి బందోబస్తును ఏర్పాటు చేసి వారిని కడప గెజిట్‌లో పొందుపరచారు. చారి త్రక నేపద్యంలో ఉన్న జాతరలో ప్రసిద్ది చెందింది.ప్రతి ఏడాది మహాశివరాత్రి పండుగ ముగిసిన రోజే జాతరను ఘనంగా నిర్వహిస్తుంటారు. జాతరకు జిల్లా నుండే కాకుండా రాయలసీమలోని జిల్లాలైన అనంతపురం. కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తుంటారు. లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనం తపురం గ్రామంలో కొలువైన గంగమ్మకు అదే మండలం కుర్నూతల గ్రామం చాగల గుట్టపల్లె గంగమ్మ పుట్టినిల్లుగా పూర్వీకులు చెబుతుంటారు. దీంతో కుర్నూతల–అనంతపురం గ్రామాలకు ఎంతో అవినాభావ సంబంధం వుంది. నిండు తిరు ణాల రోజు ముందు రాత్రి కుర్నూతల గ్రామంలోని చాగ లగుట్టపల్లెలో గంగమ్మ కు మొదటగా పూజలు నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి గంగమ్మను ఊరేగింపుగా 10 కిలోమీటర్ల దూరంలోని అనంతపురం గ్రామంలోని గంగమ్మ ఆలయానికి ఉదయం లోపల తీసుకువస్తారు. గంగమ్మ రాకతో అనం తపురం గ్రామంలో జాతర సంబరాలు మొదలవుతాయి. భక్తులు నిండు తిరుణాల రోజు రాత్రి తెల్లవారే వరకు అమ్మవారికి పూజలు జరుపుతుంటారు. మరుసటి మైలు తిరుణాల రోజున ఉదయం జాతరలో అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగిస్తారు. అదే రోజు రాత్రి గంగమ్మ కుర్నూతల గ్రామం చాగలగుట్టపల్లెకు తిరుగు ప్రయాణం కావడంతో జాతర ము గిసినట్లు అవుతుంది. కాగా జాతరలో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి మొక్కులు చెల్లింపు చెప్పుకోదగ్గ విషయం. అమ్మ వారి జాతరలో పలుపూజలు ఇవేజాతర మొదలైనప్పటి నుంచి అమ్మవారికి మూడు రోజుల పాటు ప త్ర్యేక పూజలు నిర్వహిస్తారు. ఇందులో పధ్రానంగా కల్లు స్యాంగం ప్రధానమైంది. గౌడ (ఈడీగ) సామాజిక వర్గానికి చెందిన వారు కల్లు తీసుకొచ్చి అమ్మవారికి శాంతి చేస్తారు.ఆలయం ముందు వున్న మండపం యొక్క ప్రతేక్యత ఏవరికైన భక్తులకు కడుపు నొప్పి వస్తే అ సత్రంలో పోర్లుతే కడుపు నొప్పి పోతుందని అమ్మ వారి పై దృడమైన నమ్మకం,అమ్మ వారికి ప్రతేక్యంగా సిద్దుల పూజా నిర్వహించి వరబడిన భక్తులకు ప్రసాదాన్ని పంచి పేడతారు.

### – గంగమ్మ జాతర చరిత్రలోకి వెళితే...

రాయచోటి జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామానికి పూర్వం అనంతపురం జిల్లా నుంచి ఎడ్లబండ్లలో గోనే సంచుల విక్రయించే వ్యాపారులు లక్కిరెడ్డిపల్లె మండలానికి వచ్చారంట వారితో పాటూ గంగమ్మ తల్లి బండిలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు వారు పలు గ్రామాలు తిరిగి ఓ (గంగమ్మ జాతర) స్థలానికి చెరుకుంటారట. అక్కడే ఉన్న పోలం కంచె వద్ద అమ్మవారు నిలచిపోయారని ప్రతీక. అంటారు తిమ్మిరెడ్డి ఉత్తారెడ్డి తన పొలానికి క ంప తొడుగులు కొట్టించాడు. కొంత కాలం తరు వాత రెడ్డి తన పొలంలోని కంప తొడుగులను తోలమని కూలీలను పంపారు. కూలీలు కంప తొడుగులను తోలుతు న్నారు. అన్ని తోడుగులు తోలగా ఒక తోడుగు మాత్రం నిలిచి పోయింది. ఆ తోడుగును కూలీలు ఎంత లాగినా కదలలేదు. చివరకు మోకులు కట్టి తోడుగును లాగినా కూడా కదలలేదు. దీంతో దిక్కుతోచని కూలీలు విషయాన్ని పొలం యజమాని ఉత్తారెడ్డికి తెలిపారు. దీంతో ఆయన ఒక కాడి ఎద్దులను తొడుగుకు కట్టించి లాగినప్పటికి ప్రయోజనం లేకపోయింది. చివరకు 10 గాండ్ల ఎద్దులను కట్టి లాగినప్పటికి తోడుగు కదలలేదు. విధిలేని పరిస్థితిలో రైతు తోడుగును అలాగే వదిలేశాడు. కొంత కాలం తరువాత ఆ ప్రాంతంలో మేకలు మేపుతున్న బాలిక ముందు గంగమ్మ దేవత ప్రత్యక్షమై కంప తోడుగు వున్న ప్రాంతంలో తనకు గుడిని కట్టించి పూజారిని నియమించి ప్రతి ఏడాదికి తనకు జాతరను జరిపించాలని చెప్పి అదృశ్యమైనట్లు పెద్దలు చెబుతుంటారు. బాలిక ద్వారా విషయం తెలుసుకున్న గ్రామస్థులు కంప తొడుగులు వున్న ప్రాంతంలో బండ రాళ్ళను గుడి ఆకారంలో అమర్చి పూజలు ప్రారంభించారు. అప్పటి నుండి వరుసగా ప్రతి ఏటా మహాశి వరాత్రి పర్వదినం ముగిసిన రెండు రోజుల అనంతరం జాత రను నిర్వహిస్తూ రావడం అనవాయితీగా మారింది. తిరు ణాల మొదటి రోజును నిండు తిరుణాలగానూ, రెండవ రోజు ను మైలు తిరుణాల గానూ పేర్కొంటారు. మైలు తిరుణాల రోజు రాత్రి సమయంలో జాతర జరుగు ప్రాంతంలో ఎవ్వ రూ వుండరు. ఒకవేళ ఎవరైనా వుంటే వారు గంగమ్మకు ఆహూతి అవతారన్న దృఢమైన నమ్మకం భక్తులలో చోటు చేసుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంటోంది. సుమారు 50 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో కరువు కాటకాలు చోటు చేసుకోవడం వల్ల ప్రజలు, పశువులు తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతుంటే వారి బాధలను తీర్చేందుకు ఇక్కడ వెల సిందనే ప్రచారం కూడా వుంది. జాతర నందు భక్తులు అమ్మ వారికి వందలాది జంతువులను బలి ఇస్తుంటారు. బలి ఇచ్చి న జంతువుల రక్తాన్ని అన్నంతో కలిపి అమ్మవారి ముందు కంభం పెడతారు. జాతర సందర్భంగా భక్తులు చేసుకునే సంబరాలు అంబరాన్ని అంటుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. జాతరను పురష్కరించుకొని సంతానం లేని మహిళలు పిల్లల కోసం అమ్మవారి ముందు సిద్దలకు వరప డడం ప్రత్యేకం. జాతరలో వందలాది టెంకాయ బండ్లు, చాందినీ బండ్లు, తిడి మాను, కుంకుమబండ్లు అమ్మవారి చుట్టు ప్రదక్షిణలు చేయడం భక్తులను కనువిందు కలిగిస్తుంది. నిండు తిరుణాల రోజున జరిగే సంబరాలను ప్రత్యక్షంగా తిల కించే వారికి అందులో మజా తెలుస్తుంది. ముఖ్యంగా భక్తుల కోలాటాలు, చెక్కభజనలు, హరికథలు, బుర్రకథలు జాతర మారుమ్రోగుతుంది. మొత్తం మీద ఎంతో పురాతన చరిత్ర కలిగిన అనంతపురం గంగమ్మ జాతర సీమలో జరిగే గంగ జాతరలో అన్నింటిలో కంటే గొప్పదిగా చెప్పుకోవచ్చు.





## పెద్దేరు కాలువ పనులలో ఉపాధి కూలీల జాతర



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల పరిధిలోని పెద్దేరు ప్రాజెక్టు కాలువలు గత కొంత కాలంగా శుభ్రం చేయకపోవడంతో కంప చెట్లతో అటవీ ప్రాంతాన్ని తలపించి ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగునీరు అందలేదు. ఈ విషయమై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి స్పందించి ప్రాజెక్టు కుడి ఎడమ కాలువలు శుభ్రం చేయడానికి ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పెద్దేరు ప్రాజెక్టు రెండు కాలువలు శుభ్రం చేయడానికి ఉపాధి హామీ ఏపీడీ మధుబాబు ఆదేశాలతో ఏపీవో అంజనప్ప సూచనలతో ఇంజినీర్ రామన్న సారథ్యంలో వందలాది మంది కూలీలు రెండు కాలువలను దాదాపు పూర్తి చేశారు. ఇందులో భాగంగా పెద్దేరు ప్రాజెక్టులోని సాగునీరు విడుదలై కొటాల, జుంజురపెంట, ఆర్ఎన్ తాండా, గోపిదిన్నె పంచాయతీలలో రైతులు రబీ సాగులో నిమగ్నమయ్యారు. సాగునీరు విడుదలకు సహకరించిన ఎమ్మెల్యేతో పాటు ఉపాధి హామీ అధికారులకు ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాప్తాడుకు భారీగా తరలివెళ్లిన వైకాపా నాయకులు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు తంబళ్లపల్లి మండలం నుంచి భారీ ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు సైతం తరలి వెళ్లారు. ఉదయం ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డిల సారథ్యంలో మండలంలోని 21 పంచాయతీల నుంచి భారీగా జన సమీకరణతో వాహనాలలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలం నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి బహిరంగ సభకు తరలి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిల జయ జయ ద్వానాలతో బహిరంగ సభకు కాన్వాయ్‌లతో తరలివెళ్లారు.

## సిద్ధం సభకు భారీగా తరలివెళ్లిన వైసీపీ నేతలు



కలికిరి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సిద్ధం సభకు కలికిరి మండలం నుంచి భారీగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు బస్సులు, తమ సొంత వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. సిద్ధం సభకు భారీగా కార్యకర్తలను, నాయకులను తరలించి విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంటు ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కార్యకర్తలకు, వైసీపీ నాయకులకు పిలుపునిచ్చారు. దీంతో కలికిరి పంచాయతీ నుంచి ఇటీవల వైసీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ మైనార్టీ యువ నాయకుడు కలికిరి మండలం మైనార్టీ జేఏసీ అధ్యక్షుడు ఎస్.హనీఫ్ 120 మంది వైసీపీ కార్యకర్తలను బస్సుల్లోనూ, తమ సొంత వాహనాల్లో సిద్ధం సభకు తరలించారు. మండలంలోని ప్రతి పంచాయతీ నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

## కొత్త హరిజనవాడలో మంచినీటి బోరు ఏర్పాటు

కలికిరి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ కొత్త హరిజనవాడలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ మంచినీటి సమస్య పరిష్కరించేందుకు గాను 15వ ఆర్థిక సంఘం నిధుల్లో నుంచి నూతన రక్షిత మంచినీటి బోరు వేయించడం జరిగింది. కొత్త హరిజనవాడలోని రక్షిత మంచినీటి బోరులో ఇటీవల మంచినీరు తగ్గడంతో మంచినీటి సమస్య తలెత్తింది. దీంతో గ్రామస్థులు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి మండల స్థాయి అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సహకారంతో కొంత బోరు ఏర్పాటు చేయడంతో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది.

## మదనపల్లె జిల్లా ప్రకటనపై రథయాత్ర ప్రారంభం



మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆదివారం బహుజన యువసేన(బివైఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార రథాన్ని కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా బివైఎస్ అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ మదనపల్లెను జిల్లాగా ప్రకటించిఉంటే ప్రజలంతా ఎంతో అభివృద్ధి చెందేవారని, జిల్లా హోదా కలిగిన మదనపల్లెను విస్మరించడం భావ్యం కాదన్నారు. మదనపల్లెను జిల్లా కేంద్రం అయి ఉంటే పరిశ్రమలు, పెట్టుబడిదారులు వల్ల యువతకు ఉపాధి కలిగి ఉండేదన్నారు. మదనపల్లె అన్ని విధాల జిల్లాకు తగ్గట్టుగా అర్హతలు ఉన్న ప్రభుత్వం ప్రకటించకపోవడం భావ్యం కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆలోచనతో ఓటుహక్కు వినియోగించుకొని మదనపల్లెను జిల్లాగా మనమే సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, సుధాకర్, శశి, విద్యాసాగర్, ముబారక్, బాలు, శశికుమార్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం స్వాధీనం - కేసు నమోదు

దువ్వూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

మండలంలో 2 చోట్ల అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎడమడక తనిఖీ కేంద్రం వద్ద ట్రావెల్స్ బస్సు తనిఖీ చేయగా శ్రీకాంత్ అనే వ్యక్తి వద్ద 19 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలోని ఒక గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా సుబ్బారెడ్డి అనే వ్యక్తి నుంచి 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సిద్ధం సభకు భారీగా తరలి వెళ్ళిన నాయకులు



మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన సిద్ధం బహిరంగసభకు మదనపల్లె నియోజకవర్గం నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీగా వాహనాల్లో తరలివెళ్లారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్ళారు. ఉదయం 8గంటల నుంచి మదనపల్లె, రూరల్ మండలం, రామసముద్రం, నిమ్మనపల్లె మండలాల నుంచి భారీ ఎత్తున వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించే సిద్ధం సభకు తరలి వెళ్ళారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలతో పాటు నాయకులు, కార్యకర్తలు సిద్ధం సభకు తరలి వెళ్ళారు.

## జయహో వాల్మీకి సమావేశాన్ని జయప్రదం చేయండి

రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు




మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

జయహో వాల్మీకి రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 3న పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపం నందు రాష్ట్ర స్థాయి వాల్మీకి రౌండ్‌టేబుల్ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రానున్న 2024 ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికల్లో వాల్మీకుల ఓట్లు అస్త్రంగా మలచి ఎస్టీ పునరుద్దరణ సాధించడం ఎలా అంశాన్ని తెలియజేయడం కోసం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాల్మీకులు అందరూ ఈ సమావేశానికి హాజరై జయప్రదం చేయాలన్నారు. అనంతరం సమావేశానికి సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిసంఘం నాయకులు జయసింహ, మంజునాథ్, నిర్మలమ్మ, రెడ్డమ్మ, కాంతమ్మ, శ్రీనివాసులు, శ్రీరాములు, నరసింహులు, కొండయ్య, చంద్రశేఖర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## సిద్దం సభకు తరలిన వైసిపి నాయకులు



రామసముద్రం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలో అన్ని పంచాయితీల నుంచి రాప్తాడులో జరిగిన సభకు తరలి వెళ్ళారు. వైసిపి నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్ళారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, ఎంపి మిథున్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్తానిక సర్పంచ్, ఎంపిటిసిలు భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, గంగాదర్‌నాయుడు, నందకిషోర్‌రెడ్డి, రాధారెడ్డి, కనాని గెవన్న, వైసిపి నాయకులు తిమ్మారెడ్డి, దొడ్డిపల్లి ఆనద, సచివాలయ కన్వీనర్ భాస్కర్ తదితరులు తరలిన వారిలో ఉన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహా అవతారంలో భక్తులకు దర్శనం

రామసముద్రం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



మండల కేంద్రలో వెలసిన శ్రీలక్ష్మీ జనార్థనస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహాస్వామి అవతారంలో భక్తులకు దర్శనం అందించారు. లక్ష్మీ జనార్ధనస్వామికి ఆలయ అర్చకులు పార్థసారధి బటర్ కులశేఖర్ బటర్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి దశావతారంలో భాగంగా ప్రతిరోజూ ఒక్కో అవతారంలో భక్తులకు స్వామివారు దర్శనమిస్తారని అర్చకులు తెలిపారు.

## రేపు గూడరేవుపల్లె కస్పా వద్ద బాబుషూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

పీలేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్తః

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మండలంలోని గూడరేవుపల్లె కస్పా నుంచి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తామన్నారు, కావున తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, తెదేపా అనుబంధ విభాగాల అధ్యక్షులు, తెదేపా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని మండల తెదేపా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి కోరారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం జిల్లా మదనపల్లెలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీపుంగనూరు ఇన్‌చార్జ్ చిన్నరాయల్, రాయచోటి ఇన్‌చార్జ్ పటాన్, నాయకులు నరేష్, చైతన్య, కుప్పం ఇన్‌చార్జ్ ఆదిత్య నరేష్, చిత్తూరుజిల్లా నాయకులు కలపరవి, మోహన్ ప్రదీప్ కరుణాకర్‌లతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ భవానిప్రసాద్, రాజంపేట పార్లమెంటరీ కన్వీనర్ ఆర్‌జె.వెంకటేష్‌లు ముఖ్య అతిథిగా హాజరాయ్యరు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్ధులు గెలుపుకు కృషి చేస్తానని తెలిపారుర. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షులు అమరనారాయణ, మహిళా నాయకురాలు శోభా, సునీత, నగీన, జనసేన పార్టీ నాయకులు తోట కళ్యాణ్ ఆసి, మంజు, పత, రతీష్, చిరంజీవి, సందీప్‌రెడ్డి, అయాజ్, జాఫర్, సికిందర్ పాల్గొన్నారు.

## రాప్తాడులో జరగనున్న సిద్ధం సభను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



పీలేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్తః

అనంతపురం జిల్లా రాప్తాడులో జరుగుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నటువంటి సిద్ధం సభ ఏర్పాట్లును డిప్యూటీ సీఎం నారాయణస్వామి తో కలిసి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన



గాలివీడు, ఫిబ్రవరి 18(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా షుగర్ వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ వైద్యశిబిరానికి వచ్చి ఉచితంగా పరీక్షలు, మందులు పంపిణీ చేసినట్లు షుగర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ మిట్టపల్లి పుల్లారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో వైద్య సేవలు అందిస్తూ పది సంవత్సరాలు పూర్తి చేసుకొని 11వ సంవత్సరంలోకి వెళ్తఉన్న సందర్భంగా ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ విజయ్, వెంకటేష్, ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యువత జరగబోయే ఎన్నికలకు అప్రమత్తం కావాలి

పీలేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్తః

మండలంలోని ముదుపులవేముల గ్రామం యువనాయకుడు హేమచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా నాయకులను యువతను త్వరలో జరగబోవు ఎన్నికలకు అందరిని సంసిద్ధం చేస్తూ సమావేశం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో న్యాయవాధులు సీవీ.రెడ్డి,మల్లికార్జునరెడ్డి, శంకర, నాగరాజు, బీసీ నాయకులు అప్పస్వామి, మనదమోహన్‌రెడ్డి, యువ నాయకులు భాస్కర, భాను కిశోర్, మాజీ సర్పంచి చంద్ర, హరి, సురేంద్ర, యల్లమంద శ్రీనివాసులు, రెడ్డిశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హనీఫ్ ఆధ్వర్యంలోసిద్దం సభకు తరలిన ప్రజలు




పీలేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్తః 3

మండల జేపీసీ ఛైర్మన్ మైనారిటీ నాయకులు హనీఫ్ ఆధ్వర్యంలో భారీగా వైకాపా నాయకులు, కార్యకర్తలు బయలుదేరి సిద్దం సభకు బస్సు, రెండు ఇన్నోవా వాహనాల్లో సుమారు 120 మంది వైకాపా కార్యకర్తలు, నాయకులు బయలుదేరి వెళ్లారు.

## 30 శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలి



రాయచోటి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి పై 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు నరసింహులు కోరారు. రాయచోటి పట్టణం ఆపస్ కార్యాలయంలో జరిగిన రాయచోటి మండలం కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి టి. మధుమతి, జిల్లా గౌరవ అధ్యక్షులు కె.పరుశురాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అనంతరం మండల కార్యవర్గం ఎంపిక జరిగింది. అధ్యక్షుడిగా మల్లిఖార్జున, ప్రధాన కార్యదర్శిగా గడికోట బాలాజీ, గౌరవాధ్యక్షులుగా రమేష్‌కుమార్, కోశాధికారిగా రాంప్రసాద్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, వై. అంబికేశ్వరి, కార్యదర్శి ఓబుల్‌రెడ్డి, రాజలక్ష్మిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రామాంజినేయ రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ర, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

– గౌరవాధ్యక్షులు అంబారపు వెంకటేశ్వర్లు



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

ప్రస్తుత పరిస్థితుల్లో ఛత్రపతి శివాజీ మహారాజును యువత ఆదర్శంగా తీసుకువచ్చిన అవసరం ఎంతైనా ఉందని ఆదివారం శోభాయాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయడం చాలా ఆనందంగా ఉందని ఛత్రపతి శివాజీ ఐక్యవేదిక గౌరవాధ్యక్షుడు అంబారపు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని కడప నగరంలో శివాజీ శోభయాత్ర నిర్వహించారు. కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ సమీపంలోని అంబా భవానీ ఆలయం వద్ద నుంచి శోభాయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి కడప ప్రధాన కూడలి మీదుగా యాత్ర సాగింది. ఈ శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న ప్రతి హిందువు ఘనంగా నిర్వహించుకుంటున్నారని ఇందులో భాగంగా ముందస్తు వేడుకలను ఆదివారం కడపలో శోభాయాత్రలో రూపంలో నిర్వహించామన్నారు. ప్రతి హిందువు హిందువుగా జీవించాలని హిందువుగా గర్వించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఈ శోభాయాత్రలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి టీడీపీ కడప ఇన్‌ఛార్జి మాధవిరెడ్డిలు పాల్గొని కోలాటం వేసి అందరిని ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ రవిశంకర్‌రావు, చవన్, సురేష్, ట్రెజరర్ వీరేంద్రరావు, సభ్యులు నాగార్జున, జగదీష్, నిఖిల్, పెద్దఎత్తున హిందూ ధార్మిక వేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదల పట్ల సత్ప్రవర్తన లేని సర్వేయరుపై చర్యలు తీసుకుంటాం



రాజంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :

ఓబులవారిపల్లి మండలం సర్వేయర్ సత్ప్రవర్తన పట్ల దళిత రైతులు చేసిన ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి వరప్రసాద్ తెలిపారు. ఇటీవల కాలంలో మండలంలో మండల సర్వేయరు భవాని దళిత రైతులు పట్ల,పేద రైతుల పట్ల, బుడుగు బలహీన వర్గాలు రైతులు పట్ల,ఆమె వ్యవహారిస్తున్న తీరు దురుసు ప్రవర్తన సర్వే చేయడంలో చేస్తున్న వివాదాల పట్ల ఆమెపై అనేక పత్రికల్లో కథనాలు రావడమే కాకుండా సిపిఐ, సిపిఎం ఇతర కార్మిక సంఘాలు దళిత సంఘాల నాయకులు చేసిన ధర్నాలు ఆరోపణలతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాలు కూడా అందజేశారు. ఇందులలో భాగంగా జెసి ఆదేశాల మేరకు శనివారం సర్వేయరుపై విచారణ జరపడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజల నుంచి సర్వేయరు పట్ల అనేక వ్యతిరేకతలు వచ్చాయన్నారు.వీటన్నింటిని జెసి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. సిపిఐ,సిపిఎం నాయకులు సర్వేయర్నే తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారన్నారు.ఇక్కడ జరిగిన విచారణ రిపోర్టు సమర్పించి ఆమెపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం నాయకులు చిన్నయ్య నాగమ జయరామయ్యలతో పాటు కెవిపి నాయకులు కూడా పాల్గొని విచారణ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## టీఎన్‌ఎఫ్‌ఏ పురస్కారాలు అందుకున్న లఘు చిత్రాలు

పీలేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్తః5



2022- 23 సంవత్సరంలో నిర్మించిన లఘు చిత్రాలకు ప్రకటించిన పురస్కారాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి రెండు లఘు చిత్రాలు, పురస్కారాలను అందుకున్నాయి. హైదరాబాద్‌లో కళారాజ్ మీడియా ఎంటర్‌టైన్మెంట్ శనివారం రాత్రి నిర్వహించిన టీఎస్ఎఫ్ఏ (తెలుగు షార్టు ఫిల్మ్ అవార్డు) లో పీలేరు ఎంజేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు రామ్‌చరణ్, చాణిక్యలు చిత్రీకరించిన చిట్టి ప్రేమ లఘు చిత్రం టీఎన్ఎఫ్ఏ పురస్కారాన్ని అందుకుంది. అదేవిధంగా తిరుపతికి చెందిన మురళి కొడగంటి స్వీయ రచన దర్శకత్వంలో చిత్రీకరించిన పోరాటం అనే ఇండిపెండెంట్ ఫిల్మ్‌కి బెస్టు డైరెక్టరు అవార్డు అదే చిత్రంలో ఓ జర్నలిస్టు పాత్రలో నటించిన పండ్లూరు వెంకటేష్ బెస్టు యాక్టర్ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా వారిని పలువురు యూట్యూబర్లు , కళాకారులు అభినందించారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి రాణా ప్రతాప్‌రెడ్డి చేరిక

– పుత్తాకు ఘన స్వాగతం

కమలాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

చెన్నూరు మండల కేంద్రంలో వైసీపీ నుంచి పొట్టిపాటి రానా ప్రతాప్‌రెడ్డి వైసీపీ నుంచి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో ఆదివారం తెదేపాలో చేరారు. దాదాపు వంద కుటుంబాలు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ పార్టీని నమ్ముకొన్న వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ప్రధాన సరిహద్దు రేఖలు

**1.డ్యురాండ్ రేఖ:** ఇది భారత్, అఫ్ఘనిస్తాన్‌ల మధ్య సరిహద్దు రేఖ. 1893లో సర్ మోర్టిమర్ డ్యురాండ్ ఏర్పాటు చేశారు. ఈరేఖను భారత్ గుర్తించినప్పటికీ అఫ్ఘనిస్తాన్ గుర్తించలేదు.

**2.హిండెన్‌బర్గ్ రేఖ (మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత):** ఇది జర్మనీ, పోలెండ్‌ల మధ్య సరిహద్దు రేఖ. 1917లో మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో జర్మన్ సైన్యం ఈ రేఖ వరకు దూసుకువచ్చారు.

**3.ఓడర్-నిస్సీ రేఖ(రెండో ప్రపంచ యుద్ధం తర్వాత):** ఓడర్, నిస్సీ నదుల వెంబడి జర్మనీ, పోలెండ్ దేశాలను విడదీసే సరిహద్దు రేఖ. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 ఆగస్టులో జరిగిన పోలెండ్ కాన్ఫరెన్స్‌లో ఈరేఖను నిర్ణయించారు.

**4.సీజ్‌ఫ్రైడ్ రేఖ:** ఫ్రాన్స్‌తో తన సరిహద్దులను సూచిస్తూ జర్మనీ నిర్మించిన రక్షణ నిర్మాణం. దీనిని పోర్టిఫైడ్ లైన్ అని కూడా అంటారు.

**5.మేగినాట్ రేఖ:** రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు జర్మనీ దాడుల నుంచి రక్షించుకోవడానికి ఫ్రాన్స్ తమదేశాల సరిహద్దుల వెంబడి నిర్మించుకున్న 320కిలోమీటర్ల పొడవైన సరిహద్దు రక్షణ నిర్మాణం.




**6.మెక్ మెహాన్ రేఖ:** భారత, చైనాల సరిహద్దులను నిర్ణయిస్తూ సర్ హెన్రీ మెక్ మెహాన్ గీచిన సరిహద్దు రేఖ. ఈ రేఖను చైనా గుర్తించలేదు. 1962లో ఈరేఖను ఉల్లంఘించింది.

**7.రాడ్‌క్లిఫ్ రేఖ:** భారత్, పాకిస్తాన్‌ల సరిహద్దును నిర్ణయిస్తూ సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ రూపొందించిన రేఖ.

**8.16వ పార్లల్ లైన్:** నమీబియా, అంగోలాల మధ్య సరిహద్దు రేఖ.

**9.17వ పార్లల్ లైన్:** ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాంల మధ్య సరిహద్దు రేఖ (ఈరెండు దేశాల ఐక్యతకు ముందు)

# సిద్ధం సభకు భారీగా తరలిన మండల వైకాపా శ్రేణులు

– ఏర్పాట్లను సమీక్షించిన మండల నేతలు



చిట్వేలి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడులో తలపెట్టినసిద్ధం సమావేశానికి ఆదివారం చిట్వేలి మండలం నుంచి భారీ ఎత్తున వైకాపా నేతలు అభిమానులు తరలి వెళ్లారు. కార్యక్రమ ఏర్పాట్లను మండల వైసీపీ కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, వైసీపీ నాయకులు గ్రామ ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, కనీస వేతనాల సలహా బోర్డు మెంబరు మల్లిశెట్టి వెంకటరమణలు సమీక్షించారు. సంక్షేమానికి అర్థం వైసీపీ ప్రభుత్వం అని ప్రజలు, సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీని తిరిగి వైసీపీకి అందిస్తారని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల సహకారంతో చిట్వేలి మండలంలోని ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించామన్నారు. ఎంత మంది కలిసి కుయుక్తులు పన్నినా ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై ఉన్న విశ్వాసాన్ని దూరం చేయలేరని వారన్నారు. రైల్వేకోడూరు అసెంబ్లీ స్థానాన్ని గతం కన్నా ఎక్కువ ఓట్లు మెజార్టీతో గెలుపును సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు ఎం.కనకజా, మోచర్ల నరసింహ, సర్పంచ్ బాబు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సిద్ధం సభకు తరలిన జనం



దువ్వూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

అనంతపురం రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు ఆదివారం వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైకాపా నాయకులు సమిష్టిగా పని చేసి జనాన్ని తరలించడంలో సఫలీకృతులయ్యారు. స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు పని చేసి ఎక్కువ సంఖ్యలో జనాన్ని తరలించారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, ఎడమడక, కానగూడూరు, దువ్వూరు, గుడిపాడుచిన్న సింగనపల్లె, బుక్కాయపల్లె గ్రామాల నుంచి భారీగా కార్యకర్తలు తరలి వెళ్లడంతో వైకాపా శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. సిద్ధం సభలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో బుక్కాయపల్లె సర్పంచ్, తదితరులు కలిశారు.

# ప్రజా సంక్షేమమే జగన్ ఆశయం

– అనంతపురం సిద్ధం సభకు తరలిన వైకాపా శ్రేణులు



వేంపల్లె, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ః

ప్రజా సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు కె.చంద్ర ఓబుళరెడ్డి, జేసీఎస్ కన్వీనరు ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం బహిరంగ సభకు వేంపల్లె మండల వ్యాప్తంగా భారీ ఎత్తున వైఎస్ఆర్‌సీపీ నేతలు, శ్రేణులు, కార్యకర్తలు దాదాపు 50బస్సులు, 50కిపైగా వాహనాలలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని సీఎం జగన్ అమలు చేశారన్నారు. అలాగే మేనిఫెస్టోలో చెప్పని అనేక హామీలను కూడా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే అన్నారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయకపోవడంతో ప్రజలు విస్మరించారని, సీఎం జగన్‌ను స్వాగతించారన్నారు. ఇది గత ఎన్నికల్లో ప్రజలు అందించిన విజయం అన్నారు. అదే తరహా రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారుని వద్దకే పాలన అందిస్తూ, ప్రజాభ్యున్నతికి కృషిచేసిన ఘనత సీఎం జగన్‌దే అని ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గాలివీడు, ఫిబ్రవరి 18(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1986-87లో పదో తరగతి చదివిన వారంతా కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్ ప్రసంగిస్తూ ఎప్పుడో చదివిన పాఠశాలను గుర్తించుకుని ఆనాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో సత్కరించుకోవడం గొప్ప సాంప్రదాయమని కొనియాడారు. అనంతరం ఆనాటి గురువులు మల్లన్న, నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డిలను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ఉపాధ్యాయుడు గౌస్‌మొద్దీన్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం వచ్చిన అతిథులకు రుచికరమైన వంటకాలతో విందును ఏర్పాటు చేశారు.

# వైభవోపేతంగా దేవదేవుడి చక్రస్నానం

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరాలయంలో ఆదివారం శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి చక్రస్నాం కార్యక్రమం వేద పండితులు వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారితో పాటు దేవేరీలకు ప్రత్యేక పుష్పాలంకరణ అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలతో టీటీడీ ప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్‌బాబులు వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవదేవుడి చక్రస్నానం కార్యక్రమం ఆగమ శాస్త్ర ప్రకారం మంత్రోచ్చా రణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు స్వామి వారి భజనలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సభికులను ఆకట్టుకున్నారు.కార్యక్రమాలను టీటీడీ ఏఈఓ గోపీనాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్,సిబ్బంది రవి,రమేష్‌ల పర్యవేక్షణలో నిర్వహించారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి 500 కుటుంబాలు చేరిక



బద్వేలు , ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధి 11వ వార్డులో ఆదివారం చెన్నుపల్లె సుబ్బారెడ్డి కుమారుడు నిషాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. వీరికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్ కుమార్ రెడ్డి లు పలువురికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్ కుమార్ రెడ్డి, టీడీపీ నాయకులకు చెన్నుపల్లె నిషాంత్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు భారీగా స్వాగతం పలికి గజమాలతో వారిని సత్కరించారు. అనంతరం రమణ, బుడిగి రామసుబ్బారెడ్డి, రామక్రిష్ణ, విలియం, రాజేష్‌తో పాటు 200 మంది మహిళలతో కలిసి 500 మంది పార్టీలోకి చేరారు. చెన్నుపల్లె నిషాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు వైసీపీ పార్టీలో అనేక సేవలందిస్తూ పార్టీలో ప్రథమస్థానంలో నిలిచిన వారి అనుచరులు వైసీపీ తీరుతో అసంతృప్తికి లోనై టీడీపీలో చేరినట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమె ్మల్యే విజయమ్మ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పార్టీలో అభివృద్ధి శూన్యమన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంగలరెడ్డి, మిత్తికాయల రమణ, సింగసాని విజయ్‌కుమార్, రాం భూపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, కనమర్లపూటి ప్రసాద్, మస్తాన్ బాబు, సుధాకర్, రామక్రిష్ణ, పెద్దిరెడ్డి చెన్నక్రిష్ణారెడ్డి, నిమ్మకాయల గోపాల్‌రెడ్డి, బసివి శ్రీనివాసులు, ఆదెయ్య, సుబ్బారెడ్డి, కొల్లు సుబ్బారెడ్డి , చరణ్, తోపాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**అగ్రహారంలో వైసీపీ నుంచి టీడీపీలోకి 100 కుటుంబాలు చేరిక:**

మున్సిపాలిటీ పరిధిలోని చిన్న అగ్రహారం, పెద్ద అగ్రహారం, మిద్దెలవారిపాళెం, శీలంవారిపల్లెలో మాజీ ఎంపీటీసీ హనుమంతు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన పలువురికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు వెంగళరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, సంగసాని విజయ్‌కుమార్, లద్దికం సురేష్, మిత్తికాయల రమణ, రామసుబ్బయ్య, మస్తాన్‌బాబుతో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కోసం ప్రతి బిసి నడుం బిగించాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



బిసిలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని బిసి ఆత్మగౌరవ సభలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టిడిడి కళ్యాణమండపంలో బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు ఆధ్వర్యంలో బిసి ఆత్మగౌరవ సభ నిర్వహించారు. ముందుగా బొర్రా రామాంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర్యవ వచ్చిన నాటి నుండి ప్రొద్దుటూరులో బీసీ ఎమ్మెల్యే లేదని తెలిపారు. బిసిలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, బిసిలకు సమన్యాయం, సామాజిక సాధికారత అంటారే కానీ వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసే చర్యలు లేవన్నారు. అనంతరం ప్రముఖ న్యాయవాది గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ, ప్రాంతాయ పార్టీలని బిసిలకే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలపై దాడులు, హత్యలు చేసిన వారిని రానున్న ఎన్నికలలో ఓడించాలని తెలిపారు. బిసిల సామాజిక సాధికారత పేరుతో యాత్రలు చేసి పార్టీ బీసీలకు చేసిందేమి లేదని, అదేవిధంగా బిసిలకు అన్యాయానికి గురువుతున్నారని మాట్లాడే పార్టీ కూడ బిసిల కోసం కృషి చేయడం లేదన్నారు. బిసిలకు ఏ పార్టీ టికెట్ ఇచ్చిన ఆ అభ్యర్థిని గెలిపఇంచాలని కోరారు. బిసిలకు ఏ పార్టీ టికెట్ కేటాయించని పక్షంలో ప్రతి కులం నుండి నామినేషన్లు దాఖలు చేసి బిసిల ఐక్యత చాటాలన్నారు. బిసిల కోసం పోరాడటానికి తాను సిద్ధమన్నారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిసి సోదరులందరికి కలుసుకోవడం ఆనందకరమన్నారు. బిసి, యాదవ సామాజికవర్గం నుండి తాను ఎమ్మెల్సీగా ఎదగడం కోసం బిసిల సహకారం మరువలేనిదన్నారు. బిసిలకు ఎటువంటి సమస్యలున్న పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రముఖ న్యాయవాది చెన్నా సరళాదేవి మాట్లాడుతూ బిసిలంటే ఎవరిపైనా ఆధారపడే వ్యక్తులు కాదని, కులవృత్తులు చేసుకొని జీవించేవారన్నారు. బిసిలంతా సంఘటితమై రాజ్యాధికారంలో బాగస్వామ్యం కోసం పోరాడాలని వివరించారు. ప్రస్తుతం అన్ని బిసి సంఘాలు పోరాడుతున్నందును బిసిలకే టికెట్ వచ్చే అవకావం ఉందన్నారు. సమైక్యంగా పోరాడితే విజయం సాధించవచ్చన్నారు. బిసి నాయకులు శ్యామ్ కురువ మాట్లాడుతూ బిసిల నుండి చాలా మంది అసెంబ్లీకి వెల్లారన్నారు. యువత ఆలోచించి మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. జిల్లా బిసి అధ్యక్షుడు లింగమూర్తి మాట్లాడుతూ కడపలో బిసి భవన్ నిర్మించనున్నానని తెలిపారు. బిసిలకు ఇది ప్రయోజనకరమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ రావు మాట్లాడుతూ బిసి వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వాలని తెలిపారు. ఓటుసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటేయాలని సూచించారు. బిసి జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ బిసిలంటే బ్యాక్ వర్డ్ కాస్ట్ కాదని బ్రిలియంట్, బిగెస్ట్ క్యాస్ట్ అని వివరించారు. బిసి కులాల వారంతా ఒక్కో రంగంలో నిష్ణాతులని తెలిపారు. ఏ పార్టీ బీసీలకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆ పార్టీకి మద్దతు తెలపాలని, ఏ పార్టీ ఇవ్వని పక్షంలో బీసీలు స్వతంత్ర అభ్యర్థిగా అయినా పోటీ చేయాలని తెలిపారు. బిసిల కోసం పార్టీని సైతం ఏర్పాటుచేసేందుకు సిద్ధమని, బిసి వ్యక్తిని సీఎంగా చూడాలన్నదే తమ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మాదాసు మురళీ, మల్లెల భాస్కర్ తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాప్తాడు సిద్ధం సభకు కదలిన రాయచోటి

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కార్యకర్తలు

రాయచోటి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త

సార్వత్రిక ఎన్నికలకు సమర శంఖారావం పూర్తిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం నిర్వహిస్తున్న సిద్ధం సభకు రాయచోటి నియోజకవర్గం కదిలివెళ్లింది. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి వె ల్లువలా వైఎస్ఆర్‌సిపి కార్యకర్త లు, నాయకులు, అభిమానులు, శ్రేణులు తరలి వెళ్లారు. సభకు వెళ్తున్న వారికి టిఫిన్, భోజనాలు, తాగునీటిని శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సభకు వస్తున్న వారు బస్సులలో జాగ్రత్తలు పాటించి ప్రయాణం చేయాలని ఎప్పటికప్పుడు తగు సూచనలు సలహాలు అందజేశారు.



# అవోపా అధ్యక్షులుగా నూకల రెడ్డెయ్య

12 సంవత్సరాలుగా పేదవైశ్యులకు సేవలందించిన రెడ్డెయ్య : రెడ్డెయ్యను సత్కరించిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు



బద్వేలు రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలో గత 12 సంవత్సరాలుగా నిరుపేద ఆర్యవైశ్యులకు నిరంతరాయంగా సేవలందిస్తున్న నూకల రెడ్డెయ్య సేవలు సంతోషకరమని ఏపీ మహాసభ లీగల్‌సెల్ అడ్వయిజర్ పీవీఎన్. ప్రసాద్, వైవీయూ ఈసి.మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ, అవోపా జిల్లా వైస్ ప్రెసిడెంట్ సివి.నాగేశ్వరరావు, ఏపీ స్టేట్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చప్పరపు సుబ్బారావు, అవోపా సలహాదారులు ఉరిమి సుబ్బారావు, చెన్నకేశంపల్లె ప్రధానోపాధ్యాయులు ఏవి.రమణయ్య, సెక్రటరీ జొన్నలగడ్డ శ్రీదర్‌తో పాటు పలువురు అన్నారు. అవోపా కమిటి కాల పరిమితి ముగియడంతో ఆదివారం శ్రీ వాసవి ఏసీ మిని కళ్యానమండపంలో నిర్వహించిన ఆవోపా కమిటి సభ్యుల కార్యక్రమానికి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని గతంలో ఆవోపా కమిటి అధ్యక్షులుగా నూకల రెడ్డెయ్య సేవలను గుర్తించి మరో సారి ఆయననే అధ్యక్షులుగా సమావేశంలో పలువురు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఎక్కడా లేని విధంగా బద్వేలు పట్టణంలో ఆవోపా కమిటి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. 2012 మార్చిలో అవోపా అధ్యక్షులుగా నూకల రెడ్డెయ్య బాధ్యతలు చేపట్టి నప్పటినుంచి నేటికి 12 సంవత్సరాలుగా వారు పలువురి దాతల సహకారంతో ప్రతి నెల నిరుపేద ఆర్యవైశ్యులుకు పెన్షన్, ఉచిత మందులు, ఆల్పాహారం, ప్రతి దసరా, సంక్రాంతి పండుగలను దృష్టిలో పెట్టుకుని అందరితో సమానంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వారికి అవసరమైన నూతనవస్త్రాలు, నిత్యావసర సరుకులు వారికి స్పెషల్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి నిరుపేద ఆర్యవైశ్యులలో నూకలరెడ్డెయ్య ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. కరోనా సమయంలో కూడా నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం సంతోషకరమన్నారు. రాబోయే రోజులలో పేద ఆర్యవైశ్యులను దృష్టిలో ఉంచుకుని ఆయన శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం అధ్యక్షులు రెడ్డెయ్య మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మరళా తనను అధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గొల్లమందల వేణుగోపాల రామక్రిష్ణ, పబ్బతి సత్యనారాయణ, హాజరత్, పైడిమర్రి సుబ్రమణ్యం, గురుబ్రహ్మం, మాధవిలత, పెసలశ్రీవాణితో పాటు పలువురు ఆవోపా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

టోర్నమెంటులో విజేతగా నిలిచిన ఏఎస్ఎస్ఆర్ మొబైల్స్ టీం



బద్వేలు రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోరుమామిళ్ల కలవకూరి రమణ ఆధ్వర్యంలో బద్వేలు నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంటును నిర్వహించారు. టోర్నమెంటులో పలు టీములుగా పోటా పోటీగా ఆడినప్పటికి ఏఎస్ఆర్ మొబైల్ టీం విజేతగా నిలిచింది. ఇందులో బెస్ట్ బౌలర్‌గా బద్వేలుకు చెందిన కన్న, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఫారూక్, మ్యాన్‌ఆఫ్‌ద సిరీస్ పోరుమామిళ్ల రాజశేఖర్‌కు లభించాయి. అనంతరం టీడీపీ యువనేత రితేష్‌రెడ్డి కెప్టెన్ సుబ్బారెడ్డికి రూ.50,116లు అందించారు.అనంతరం రితేష్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, ఆటగాళ్లలో స్నేహభావం కూడా ఏర్పడుతుందన్నారు. అనంతరం రన్నర్స్, విన్నర్స్‌టీమును ఆయన అభినందించారు.

# సామాన్య కార్యకర్తలా - ప్రజల మధ్యలో రాప్తాడు సిద్ధం సభలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :

అనంతతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సి ద్ధం సభకు నీటి బొట్టు.. బొట్టు..కలిసి ప్రవాహమైన ట్టు జనం..జనం.. ప్రభంజ నమై కదిలివచ్చిన జనం మధ్య సామాన్యుడిగా రాయ చోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి జగనన్న అభిమానాన్ని ఆస్వాధించారు. పార్టీ కార్యకర్తగా మారి అభిమాన నాయకుడి కోసం పరి తపిస్తున్న జనం మధ్య నిల్చుని తను జెండా ఊపుతూ వారి ఆనందంలో భాగమయ్యారు. విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రి జగన్ సభా వేధిక పైకి రావాలని సూచించిన చిరునవ్వుతో జెండా ఊపుతూ జనం మధ్య కేరింతలతో కలిసి జగనన్నకు జేజేలు పలికారు. ఈ సంఘటన రాప్తాడు సిద్ధం సభలో సామాన్య కార్యకర్తలా ప్రజల మధ్యలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రజలతో మమేకమయ్యారు. సభా ప్రాంగణానికి మూడు కిలోమీటర్ల దూరంలో నే ట్రాఫిక్ కావడంతో వాహనాలు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తన నివాసంలో నుంచి దిగి మూడు కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. రాయచోటి నియోజకవర్గం నుంచి సభకు తరలి వచ్చిన వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు, నాయకులు, అభిమానులకు టిఫిన్లు, భోజనాలను శ్రీకాంత్‌రెడ్డి దగ్గరుండి అందజేశారు.

# జగనన్నకు చెబుదాం - స్పందన నేడే

– జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :5

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 19న సోమవారం ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం-స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ,మండల, డివిజన్‌లలో అధికారులకు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎస్ఎల్ఏ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కోవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఇద్దరు వ్యక్తులు

అందుబాటులో లేని అంబులెన్స్,ప్రభుత్వ డాక్టర్

రైల్వేకోడూరు అర్బన్ ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



కడప తిరుపతి నేషనల్ హైవే 716 పూర్తిగా గుంతల మయం యరొయి అతుకులతో కూడిన రోడ్డు కావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.ఇందులో భాగంగా ఆదివారం ఉప్పరపల్లి సమీపంలో మినీ వ్యాన్, రాంగ్ రూట్లో వస్తున్న బైక్ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.అంబులెన్స్ కోసం ప్రయత్నించినప్పటికీ అందుబాటులో లేకపోవడంతో చికిత్స నిమిత్తం రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలోనే తరలించారు. అయితే అక్కడ కూడా డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నర్సులు చేతనే ప్రథమ చికిత్స చేయించిన 15 నిమిషాల తర్వాత డాక్టర్ అందుబాటులోకి వచ్చారు.ప్రభుత్వాసుపత్రిలో ప్రతిరోజు డాక్టర్లు మధ్యాహ్నం తరువాత అందుబాటులో ఉండడం లేదని ప్రజలు తెలియజేస్తున్నారు.గాయాలు తీవ్రంగా ఉండడంతో చికిత్స నిమిత్తం తిరుపతికి వెళ్లాలి అని తిరిగి మళ్లీ అంబులెన్స్ ప్రయత్నించగా అప్పటికి ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులోకి రాలేదు.అయితే ప్రభుత్వ అంబులెన్స్ కోసం గంటలు తరబడి నిరీక్షించాల్సి వస్తుందని తెలియడంతో ప్రైవేట్ అంబులెన్స్ లోనే తిరుపతి ఆసుపత్రికి తరలించడం జరిగింది.మిగితా వివరాలు తెలియాల్సి ఉంది.

# హరహరమూర్తి అయ్యప్పస్వామి గుడికి భూమి పూజ

బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని హరిహర అయ్యప్ప నగర్‌లో నూతనంగా అయ్యప్పస్వామి దేవాలయానికి తన స్వంత స్థలంలో చంద్రస్వామి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి అచలానంద పీఠాధిపతి విరజానంద స్వామి బ్రహ్మంగారి పూర్వపు పీఠాధిపతి కుమారుడు వెంకటాద్రిస్వామి, గురుస్వాములు పాల్గొన్నారు. చంద్ర స్వామి మాట్లాడుతూ తన శక్తివంచన లేకుండా లక్ష రూపాయల విలువైన స్థలంలో అయ్యప్ప స్వామి దేవాలయాన్ని నిర్మించనున్నామని, దాతల సహకారం అందించినా, అందించకపోయినా హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి దేవాలయాన్ని నిర్మిస్తామని మంచి సంకల్పంతో చేపట్టే కార్యక్రమాన్ని అంతా అయ్యప్పస్వామి నెరవేరుస్తాడనే నమ్మకం నాకుందని ఆయన తెలిపారు.

# సిద్ధం సభకు తరలిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ః



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం నిర్వహించిన సిద్ధం సమావేశానికి పులివెందుల నుండి వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు తరలివెళ్లారు. పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో 33వార్డుల కౌన్సిలర్లు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అభిమానులు తరలివెళ్లారు. పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, సివిల్‌సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కిషోర్, లక్ష్మిప్రసన్న, లక్ష్మిభార్గవి, విజయ్‌కుమార్‌నాయుడు, గుల్జార్‌బేగంల ఆధ్వర్యంలో వాహనాలకు వైఎస్ మనోహర్‌రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీని వైకాపాకు తిరిగి అందించాలని కోరారు.

# నాలుగున్నర కోట్ల ప్రజలకు, జగన్‌కు జరుగుతున్న యుద్ధం

మెగా డిఎస్సీ అంటూ మినీ డిఎస్సీ ఇచ్చిన వైనం

పట్టభద్రుల ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి

పులివెందుల ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలు నాలుగు న్నర కోట్ల ఆంధ్ర ప్రజలకు జగనుకు జరుగుతున్న యుద్ధం అని రాయలసీమ పట్ట బద్రుల ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం జగన్ రాప్తాడు సభ ఆత్మస్తుతి పరనింద సభ అని అన్నారు. చంద్రబాబు జపం చేయడానికే ఆ ఆసభ పెట్టినట్లుం దన్నారు. రైతులకు ఒక ప్రాజెక్ట్ అన్న కట్ట గలిగావ ,ఒక్క ఏకరా భూమికి కైన గతం కంటే ఎక్కువ నీళ్లు ఇవ్వ గలిగావా అని ,నీవు సీఎం గా ఏం మేలు చేసావో రాయలసీమ రైతుల నడుగితే చెబుతారన్నారు. రైతులు సంతోషంగా ఉంటే పులివెందులలోనే అత్యధికంగా రైతులు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు అని ప్రశ్నించారు.ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ అని ఎన్నికల సమయం లో చెప్పి ఇపుడు 57 నెలలు పూర్తి అయిన ఒక జనవరి లో అన్న జాబ్ క్యాలెండర్ ప్రకటించారా అని ప్రశ్నించారు. రాయలసీమలో సభ పెట్టి సీమకిది చేసానని చెప్పుకోలేని దీన స్థితి జగన్‌ది అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ ఎందుకు కట్టలేదో సభలో ఎందుకు చెప్పలేదు అని ప్రశ్నించారు. సీమలో ఇన్ని వేల ఎకరాలకు నీళ్లిచ్చానని ,కొత్త ప్రాజెక్టులు ఇన్ని కట్టానని ,ఇన్ని కొత్త పరిశ్రమలు తెచ్చానని ఎందుకు చెప్పలేదు .? ఇది పేదలకు పెత్తందార్లకు మధ్య జరిగే యుద్ధం కాదు ,జగన్ కు ఆంధ్ర ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం. పరిపాలన బాగుంటే ఎమ్మెల్యే అభ్యర్థులను ఎందుకు మారుస్తున్నావు .? 57 నెలలు ప్రజలను గాలికి వదిలేసి ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని సీఎంకు ప్రజలు గుర్తుకొచ్చి ఆదుకోమని పెడబొబ్బలు పెడుతున్నాడన్నారు. మెగా డీఎస్సీ అని మినీ డీఎస్సీ వేసి యువకులను , ప్రభుత్వం చేపట్టిన వెంటనే రెండు రోజుల్లోనే సిపిఎస్ రద్దు అని ఉద్యోగులు కూడా కుచ్చుటోపి పెట్టావన్నారు. జగన్ బటన్ నొక్కడం తప్ప రాష్ట్ర సమగ్రాభివృద్ధి ఎక్కడా అన్నారు.కోట్ల రూపాయలు డబ్బులు తీసుకొని రాజ్యసభ సీట్లు అన్ని రెడ్డి సామాజిక వర్గంకి ఇవ్వడం సామాజిక న్యాయమా అన్నారు.ప్రకృతి నీ అమ్ముకొని సొమ్ము చేసుకోవడం తప్పు కాదా అని , నకిలీ మద్యం తో ప్రజల ప్రాణాలు ఆడుకొంటున్నారు అని ,ప్రభుత్వం చేపట్టిన తర్వాత 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచింది తమరు కాదా అని ప్రశ్నించారు.మరో 50 రోజుల్లో ప్రజల అంతిమ తీర్పుతో జగనన్న ఇంటికి పోవడం ఖాయం అన్నారు.

వార్త విలేకరులు కావలెను

మా దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

కడప జిల్లా

కడప కలెక్టరేట్, వల్లూరు, ఒంటిమిట్ట, అట్లూరు, కాశినయన.

అన్నమయ్య జిల్లా

పుల్లంపేట, నందలూరు, సుండుపల్లి, గుర్రంకొండ, వాయల్పాడు, నిమ్మనపల్లి, పెనగలూరు.

సంప్రదించవలసిన చిరునామా:
వార్తా ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289, 8919566086.
ఇంటర్వ్యూ తేది: 19-02-2024 (సోమవారం)